జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 5 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 7


## రామయ్య ను దర్శించుకున్న ఎస్పీ



*భద్రాచలం, డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి ):*

భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామివారిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ప్రదక్షిణ అనంతరం అంతరాలయంలో మూలమూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. ఉపఆలయాలను దర్శించుకున్న అనంతరం పండితులు లక్ష్మీతాయారు అమ్మవారి ఆలయంలో వేదాశీర్వచనం జరిపి స్వామివారి ప్రసాదాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, సీఐ సంజీవరావు, ఎస్సైలు బివిస్రావు, విజయలక్ష్మి, ట్రాఫిక్ ఎస్సై మధు తదితరులు పాల్గొన్నారు.



2 లో..

# నిధులు ఇస్తామంటున్నా...
# నిలువెత్తు నిర్లక్ష్యం..!

- రూ. 40 లక్షల నిధులు ఉన్న అభివృద్ధికి నోచుకోని పాల్వంచ ఆర్టీసీ బస్టాండ్
- ఆర్టీసీ అధికారుల నిర్వాకంతో మూత్రశాల నిర్మాణంలో జాప్యం
- ఆర్టీసీ సివిల్ అధికారులు, మున్సిపల్ అధికారుల మధ్య కుదరని సమన్వయం
- అభివృద్ధి పనులు చేస్తామని ఆర్టీసీ అధికారులకు లెటర్ ఇచ్చిన మున్సిపల్ అధికారులు

బస్టాండ్ అభివృద్ధికి నిధులు ఇచ్చేందుకు మునిసిపల్ శాఖ సిద్ధంగా ఉన్నా వాటిని సద్వినియోగం చేసుకోవడంలో ఆర్ టిసి అధికారులు వ్యవహరిస్తున్న తీరు నిర్లక్ష్యానికి నిలువెత్తుగా మారింది. అమ్మ పెట్టదు, అడుక్కుతిననీదు దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించని చందంగా ఉంది పాల్వంచ ఆర్టీసీ బస్టాండ్ పరిస్థితి. పాల్వంచ బస్టాండ్ లో మూత్రశాల నిర్మాణానికి, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి రూ.40 లక్షల నిధులు సిద్ధంగా ఉన్నాయి. అనుమతులు ఇవ్వండి మహాప్రభో అంటూ పాల్వంచ మున్సిపాలిటీ ఇంజనీరింగ్ అధికారులు మొత్తుకుంటున్న ఆర్టీసీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.

◆ కొత్తగూడెం కలెక్టరేట్, ప్రజాజ్యోతి



## ఒకవైపు అభివృద్ధి...
## మరోవైపు సంక్షేమం

### మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే జారే

*అశ్వారావు పేట, డిసెంబర్ 04, ప్రజాజ్యోతి:*

ఒకవైపు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేస్తూ మరోవైపు సంక్షేమ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తూ అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ బుధవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. తెలంగాణరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుతీరి తొలి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక ఎమ్మెల్యే జారే పలు అభివృద్ధి పనులు ప్రారంభిస్తూ న్నారు. మండలంలోని అశ్వారావుపేట, ఊట్లపల్లి, వినాయకపురం, మల్లాయగూడెం, కావడి గుండ్ల బచ్చువారిగూడెం, గుమ్మడవల్లి ,ఆసుపాక, తిరుమలకుంట తదితర గ్రామాల్లో రూ.6.80కోట్లతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. రామన్నగూడెం,

మిగతా 2 లో...



# భద్రాద్రిలో...
# బెల్టు బాదుడు..



*భద్రాచలం టౌన్, డిసెంబర్ 4(ప్రజాజ్యోతి )*

భద్రాచల పట్టణంలో బెల్ట్ షాపుల బాదుడు అధికమైంది. భద్రాచలం పట్టణంలో ఎటు చూసిన ఐదు కిలీమీటర్ల మేరా పరిధి ఉండదు.కానీ ఇక్కడ రెండొందలకు పైగా మద్యం బెల్టు షాపులు ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. కేవలం ఒక ఐటిడిఏ రోడ్ లోనే 20 కు పైగా బెల్టు షాపులు నడుస్తున్నాయి. రామాలయం సెంటర్ నుండి పట్టణంలో ఉన్న

మిగతా 2 లో...

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను నోటిసు బోర్డులో ప్రదర్శించాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



*కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి ):*

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను గురువారం సాయంత్రం లోపు జిల్లాలోని అన్ని తాహసిల్దార్, గ్రామపంచాయతీ కార్యాలయాల నోటీస్ బోర్డ్ లో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తాసిల్దారులను ఆదేశించారు. బుధవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక మరియు సమగ్ర ఇంటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియపై అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు, జిల్లా అధికారులు తాసిల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని రూరల్ గ్రామాలలో డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా అండ్ రిపేర్ ప్రక్రియ పూర్తి అయిన మండలాలు ఇంకా పూర్తి కానీ మండలాలకు సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. పాల్వంచలో డేటా ఎంట్రీ పూర్తి అయిన వెంటనే ములకలపల్లి డేటా ఎంట్రీ ప్రక్రియ కు సహాయం అందించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అనంతరం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులను నిర్దేశిత ఫార్మేట్ ద్వారా పూర్తి చేయాలని,

మిగతా 2 లో...

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను నోటిసు బోర్డులో ప్రదర్శించాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

(మొదటి పేజీ తరువాయి...)

దరఖాస్తు తో పాటు దరఖాస్తుదారులు ఫోటో మరియు ప్రస్తుతం నివాసముంటున్న గృహం యొక్క ఫోటో పొందుపరచాలన్నారు. డిసెంబర్ 5 గురువారం సాయంత్రంలోగా నిర్దేశిత ఏ బి సి లబ్ధిదారుల జాబితాను జిల్లాలోని అన్నితాసిల్దార్ మరియు గ్రామపంచాయతీ కార్యాలయాల నోటీస్ కోర్టులో ప్రదర్శించాలని తాసిల్దారులను ఆదేశించారు. ప్రదర్శించిన జాబితాలో అభ్యంతరాలు స్వీకరించటం కోసం గ్రామసభలు నిర్వహించాలని, గ్రామ సభలు వీలైతే గ్రామపంచాయతీ కార్యాలయం పరిధిలో లేదా గ్రామాల్లోని నిరుపేద అవసాల వద్ద నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలో ఎక్కడ నిర్వహించేది తాసిల్దార్ మరియు గ్రామపంచాయతీ కార్యాలయాలు నోటీస్ బోర్డ్ లో ప్రజలకు విధంగా ప్రదర్శించాలన్నారు. గ్రామ సభలలో వచ్చిన అభ్యంతరాలపై సత్వరమే విచారణ చేపట్టి తగిన నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి సమస్యలు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## టియస్ఆర్టీసీ భద్రాచలం డిపో వనభోజన మహోత్సవం



*భద్రాచలం టౌన్, డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి )*

బుధవారం రెండవ రోజు టియస్ఆర్టీసీ భద్రాచలం డిపో లో జరిగిన వనభోజన మహోత్సవంలో రీజినల్ మేనేజర్ సరి రామ్, డిప్యూటీ ఆర్ ఎం భవాని ప్రసాద్ పాల్గొని ప్రసంగించరు. ఉద్యోగులు ఎంతో ఆనందంగా ఆటపాటలతో రోజంతా సరదాగా గడిపారు. ఆటలలో గెలుపొందినవారికి ఆర్ ఎం చేతుల మీదుగా బహుమతులు అందించినారు. ఈ కార్యక్రమం లో డిపో మేనేజర్ తిరుపతి ,సీఐ గౌతమీ, అల్లం నాగేశ్వరావు, యస్ ఎం వీర వెంకన్న సిబ్బంది పాల్గొన్నారు.

## యల్ జి కొనుగోలు పై బహుమతిలు

*భద్రాచలం టౌన్, డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి )*

యల్ జి లో దసరా, దీపావళి పండగ సందర్భంగా యల్ జి లో ఇండియా క సెలబ్రేషన్ లక్కీడ్రా లో పాల్గొని గెలుపొందిన కే శ్రీనివాస రావు భద్రాచలం పట్టణంలో బజాజ్ ఎలక్ట్రానిక్స్ నందు 21749 రూపాయలు విలువ గల 32 ఇంచెస్ టెలివిజన్ కొనడం జరిగింది. ఇండియా క సెలబ్రేషన్ విన్ డ్రీం హోమ్ ప్యాకేజీ లో ఉచితంగా పాల్గొని 4 లక్షల విలువగా గల బహుమతిని గెలుచుకున్నారు. ఈ బహుమతిని యల్ జి బ్రాంచ్ మేనేజర్ కోలా శ్రీధర్ , సిరాజ్ , మార్కెటింగ్ మేనేజర్ – యస్ .కిరన్ కుమార్ , మార్కెటింగ్ టీం బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో బజాజ్ ఎలక్ట్రానిక్స్ అధినేత పవన్ బజాజ్, మేనేజర్ సతీష్, మేనేజర్ వినోద్ తదితర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కస్టమర్ మాట్లాడుతూ యల్ జి వస్తువులు గెలుచుకున్నందుకు గాను యల్ జి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్వల్పంగా కంపించిన భూమి

### భయంతో బయటకు పరుగులు తీసిన ప్రజలు



*అశ్వారావు పేట, డిసెంబర్ 04, ప్రజాజ్యోతి:*

పట్టణంలో బుధవారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో భూమి 8 సెకండ్ల పాటు కంపించింది. ఇళ్లలోని వస్తువులు స్వల్పంగా కదలడంతో ప్రజలు బయటకు పరుగులు తీశారు. ఏం జరిగిందో అర్థం కాని ప్రజలు చాలా సేపటి వరకు లోపలికి వెళ్ళటానికి భయపడ్డారు. తర్వాత భూకంపం వచ్చినట్లు కథనాలు వెలువడటంతో స్థానికులలో విస్తృతంగా చర్చ నడిచింది.

# నిధులు ఇస్తామంటున్నా నిలువెత్తు నిర్లక్ష్యం

*కొత్తగూడెం కలెక్టరేట్ / డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి ):*

దాదాపు నాలుగు సంవత్సరాలుగా ఆ నిర్మాణ పనులు చేసేందుకు నిధులు మున్సిపాలిటీ దగ్గరే మూలుగుతున్నాయి. నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన పాల్వంచ బస్టాండు ప్రస్తుతం శిథిలావస్థకు చేరి ప్రయాణికులకు అసౌకర్యంగా మారింది. మేడారం జాతర, భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మహోత్సవాలు సందర్భంగా పాల్వంచ బస్టాండ్ ను రంగులతో తీర్చిదిద్దడమే తప్ప బస్టాండ్ భవనం శిథిలావస్థకు చేరి ప్రయాణికులపై పెచ్చులు పడి తీవ్ర గాయాలైన సంఘటనలు అనేకంగా ఉన్నాయి. అయినప్పటికీ ఆర్టీసీ అధికారులు మాత్రం ప్రయాణికుల సౌకర్యాలు పై నిర్లక్ష్యం నిలువెత్తుగా కనబడుతుంది. బస్టాండు నిర్మాణ సమయంలోనే మూత్రశాలలు నిర్మించడంతో పూర్తిగా అవి కూడా శిథిలావస్థకు చేరాయి వీటిని ఆర్టీసీ అధికారులు మూత్రశాలలకు రంగులు దిద్ది పేర్లు రాసి నిధులను దుర్వినియోగం చేస్తూ కమిషన్లు తీసుకోవడం తప్ప ఏమాత్రం పాల్వంచ బస్టాండు అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆరోపణలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. ప్రస్తుతం మూత్రశాల ల నిర్వహణ లోపం ప్రయాణికులకు అవి ఎంత మాత్రం ఉపయోగకరంగా లేవు. ఆర్టీసీ అధికారులు అనాలోచితముగా బస్టాండ్ చుట్టూ ప్రైవేట్ వ్యక్తులకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వడంతో టెండర్ ద్వారా షాపింగ్ నిర్మాణానికి దక్కించుకున్న యజమానులు డ్రైనేజీ లేకుండా షాపులు నిర్మించుకున్నారు. దీంతో మూత్రశాలల నుంచి వచ్చే మురికి నీరు బయటకు వెళ్లడానికి డ్రైనేజీ లేదు. చిన్నపాటి వర్షం వచ్చిన దుకాణాల నుంచి వచ్చే నీరు మూత్రశాలల నీరు బస్టాండ్ లో నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. దీంతో బస్టాండ్ ప్రాంగణమంతా దుర్వాసనతో తీవ్ర దుర్గంధం వేదజల్లుతుంది పాల్వంచ బస్టాండ్ ఇన్ని సమస్యలతో ఉన్నప్పటికీ ఆర్టీసీ అధికారులకు మాత్రం చీమకుట్టినట్లైనా లేదు. పైగా మున్సిపాలిటీ అధికారులు వారి నిధులతో వారే నిర్మించే ఇస్తామంటున్న ఆర్టీసీ అధికారులు మాత్రం సహకరించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై ప్రజాజ్యోతి విలేకరి ఆర్ఎం ను సంప్రదించగా మున్సిపాలిటీ తమకు ఎలాంటి వ్రాతపూర్వకమైన లెటర్ రాలేదని పేర్కొన్నారు. గత రెండు రోజుల క్రితం మున్సిపల్ అధికారులు అభివృద్ధి చేస్తామని తమ వద్ద నిధులు పనులకు హెచ్చిస్తామని ఆర్టీసీ అధికారులకు లిఖితపూర్వకంగా లెటర్ అందించినట్లు తెలిసింది. ఇప్పటికైనా ప్రయాణికులను దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ సివిల్ అధికారులు, మున్సిపల్ అధికారులు చర్చించుకొని పాల్వంచ బస్టాండ్ ను అభివృద్ధి చేసి ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఇంతకాలం మున్సిపాలిటీ వద్ద ఉన్న స్వచ్ఛభారత్ నిధులతో కొంత అభివృద్ధి చేసినప్పటికీ ఇంకా ప్రయాణికులు అసౌకర్యాలు నడుమ ఇబ్బందులకు గురవుతున్న కారణంగా ఆర్టీసీ సివిల్ అధికారులు కమిషన్లకు ఆశపడకుండా మున్సిపాలిటీ వద్ద ఉన్న నిధులతో బస్టాండ్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ప్రయాణికులు మెచ్చుకునేలా తీర్చిదిద్దాలని పలువురు కోరుతున్నారు. పాల్వంచ బస్టాండ్ లో ప్రస్తుత సమస్యలు మొదటిగా మూత్రశాలలను మెరుగుపరచడం, వర్షం వచ్చినప్పుడు వర్షం నీరు ఎక్కడ నిలవకుండా చూడటం, బస్టాండ్ లో ప్రయాణికుల కోసం టీవీ అమర్చటం, బస్టాండ్ కాంప్లెక్స్లో అద్దెకు ఉంటున్న షాపు యజమానులకు తాగునీటి సౌకర్యం, డ్రైనేజీ సౌకర్యం, సైకిల్ స్టాండ్ నిర్వహణ, తదితర పనులు పూర్తి చేయాల్సి ఉంది.

# భద్రాద్రిలో బెల్ట్ బాదుడు

(మొదటి పేజీ తరువాయి...)

ప్రతీ వార్డులో 10 కు పైగానే షాపులు నడుస్తున్నాయి. దీనికి తోడు ప్రధాన రహదారుల పై కూడా పదుల సంఖ్యలో షాపులు నడుస్తున్నాయి . మరి కొన్ని ప్రాంతాలలో టేక్ అండ్ గో ను పాటిస్తుండగా, మరి కొన్ని ప్రాంతాల్లో చక్కని సౌకర్యలతో సిట్టింగులు ఏర్పాటు చేసి మద్యం తోపాటు రుచికరమైన మాంసాహారాలు అందిస్తున్నారు. సిండికేట్ కేంద్రంగా ఈ షాపుల భాగోతం పెద్ద ఎత్తున సాగుతుండగా ఇటు వైన్ షాప్ లైసెన్సు దారులు రోజుకు లక్షల రూపాయాలను ఆర్జిస్తున్నారు . మద్యం కావాలంటే 24/7 అందుబాటులో ఉంటుంది. మద్యం కావాలి అనుకున్న వారు కొంచం కొద్దిగా రేటు ఎక్కువ పెట్టాల్సి వస్తుంది. భద్రాచలంలోని మద్యం వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి మద్యం వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారు. ఎక్కువ మంది మద్యం ప్రియులు వాడే విస్కీ,బ్రాందీ , బీర్లు లాంటివి వైన్ షాపుల నందు అమ్మడం లేదు. వీటిని సిండికేట్ కేంద్రంగా బెల్టు షాపులకు తరలిస్తారు. ఒక్కొక్క క్వార్టర్ సీసాపై ఉండే అసలు ధరకు అధికంగా 20 రూపాయలు కలిపి బెల్టుషాపులకు విక్రయిస్తూ ఉంటారు. బెల్ట్ షాప్ వారు దానికి మరో 10 అదనంగా వేసి విక్రయిస్తుంటారు. ఆ బ్రాండ్లు కావాలంటే ఒక్కొక్క క్వార్టరు అదనంగా రూ.40 వెచ్చించాల్సిందే. ఇలా బెల్టు పావుల ద్వారా నెలకు లక్షలకుపైగా అమ్మకాలు సాగిస్తుండటంతో వ్యాపారులకు 40 శాతానికి పైగా గిట్టుబాటు అవుతోంది. బెల్టు షాపుల సంగతి అటు పైడితే అసలు షాపులు మూసేసిన తర్వాత వెనుక దారిన అధిక ధరలకు అమ్ముతున్నారు. అధికారులు తనిఖీ నిర్వహిస్నున్నారనే నెపంతో గంట ముందు షాపులు బంద్ చేసి పావుల్లోని పనిచేసే వారితో ఈ రకమైన అమ్మకాలు సాగిస్తున్నారు.. రామా లయం.అంబేద్కర్ సెంటర్, యూబి రోడ్, ఐటిడిఏ రోడ్, చర్ల రోడ్ వంటి ప్రధాన రోడ్లలో పదుల సంఖ్యలో బెల్టు షాపులు పెట్టి అమ్మకాలు సాగిస్నున్నా.నిత్యవసరాలతో సమానంగా కిరాణా షాప్ లో కూడ మందు అమ్మకాలు సాగిస్తున్నా అధికారులకి కనిపించడం లేదు.

# ఒకవైపు అభివృద్ధి... మరోవైపు సంక్షేమం





(మొదటి పేజీ తరువాయి...)

మల్లయ్య గూడెం గ్రామాలలో రూ.40 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించారు. అనంతరం తిమ్మాపురం వద్ద అటవీ శాఖ అధికారులు 50 హెక్టార్ లలో నూతనంగా నాటిన ప్లాంటేషన్ ప్రారంభించి, కావడిగుండ్ల గ్రామంలో అటవీ అధికారుల కోసం నిర్మించిన రెసిడెన్షియల్ క్వార్టర్స్ ను ప్రారంభించారు. ఎమ్మెల్యే దత్తత గ్రామం చెన్నాపురాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. పెద్దవాక ప్రాజెక్టు రింగు బండ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జారే రైతులను ధైర్యంగా ఉండమని ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందుతుందని హామీ ఇచ్చారు.



అనంతరం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 85 మంది లబ్ధిదారులకు సుమారు రూ.64లక్షల రూపాయలు విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మ రాంబాబు సీనియర్ నాయకులు వీరభద్రరావు, పి ఆర్ డి ఈ శ్రీధర్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి ప్రమోద్, నండ్రు రమేష్, మిండా హరి బాబు, నార్లపాటి అశోక్, ఆకుల శ్రీను, వేల్పుల సత్యనారాయణ, ఫణి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ భవనాన్ని ప్రారంభించిన - ఎమ్మెల్యే కోరం





*టేకులపల్లి, డిసెంబర్ 04,ప్రజాజ్యోతి:*

మండలకేంద్రంలోని గోలియాతండా పంచాయతీ పరిధిలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రెసిడెన్షియల్ కోటర్స్ నూతన భవనాన్ని బుధవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు.అనంతరం పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు మానవ జాతికి స్వచ్ఛమైన గాలిని అందించే అని ఎమ్మెల్యే కోరం కనకయ్య మొక్కలు నాటారు.అధికారులు చీఫ్ కన్జర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్ డి భీమ నాయక్, డీఎఫ్ఓ జి. కృష్ణ గౌడ్, ఎఫ్డిఓ కోటేశ్వరరావు మొక్కలు నాటి మొక్కలకు నీళ్లను పోశారు .ఈ కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్ డి భీమ నాయక్, డీఎఫ్ఓ జి కృష్ణ గౌడ్, ఎఫ్డిఓ కోటేశ్వర రావు ,ఎఫ్ఆర్ఓ ముక్తా హుస్సేన్, సెక్షన్ ఆఫీసర్లు శ్రీను,పి.దేవ సింగ్, ఎంహెచ్ రాం, బీట్ అధికారులు ఎస్ నగేష్, డి రామ్మూర్తి, బి రామ్ సింగ్, బి పవన్ కుమార్, ఏ.గాంధీ,బి లక్పతి, జి.లక్ష్మణ్, బి రవి, ఎల్ గౌరమ్మ, బి శ్రీలత, సీనియర్ అసిస్టెంట్ అశోక్, కంప్యూటర్ ఆపరేటర్ బలరాం,బేస్ క్యాంప్ నరేష్, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్య దళ్సింగ్ నాయక్ , జిల్లా నాయకులు కోరం సురేందర్, ఇదిగణేష్,సర్దార్,ఇస్లావత్ రెడ్డినాయక్,సుదీప్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం

*భద్రాచలం టౌన్, డిసెంబర్ 4(ప్రజాజ్యోతి )*

భారతీయ జనతా పార్టీ భద్రాచలం నియోజకవర్గ స్థాయి సమావేశం భద్రాచలం బీజేపీ మండల అధ్యక్షులు శ్రీ ములిశెట్టి రామ్మోహన్ రావు అధ్యక్షతన భద్రాచలంలో జరిగింది.ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్రీ కుంజా ధర్మా రావు ప్రసంగిస్తూ స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలు, చేసిన హామీల అమలు అస్పష్టంగా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మొదటగా భద్రాచలం నియోజకవర్గంలో గోదావరి వరదల వలన భద్రాచలం పట్టణంతో పాటు అనేక గ్రామాలు వరదముంపుకు గురవుతున్నాయని, అక్కడ కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి ఇల్లు కట్టిస్తాం అన్నారు,ఆ హామీ అమలు కాలేదు. గోదావరికి ఇరు ప్రక్కల కరకట్ట నిర్మాణం చేస్తాం అని రూ.1000 కోట్లు ప్రకటించినప్పటికీ వాటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు అన్నారు. అదేవిధంగా ఆంధ్రాలో కలిపిన 5 గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలం నియోజకవర్గంలో కలుపుతామని అని హామీ ఇంతవరకు అమలు కాలేదన్నారు.ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలులో ఆరు అబద్ధాలుగా మిగిల్చారని ఎద్దేవా చేశారు. మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ప్రతి నెల ఇస్తాం అన 2500 రూపాయల ఊసే ఇంతవరకు లేదు . రూ.500 కి గ్యాస్ సిలిండర్ పథకం అర్హులందరికీ ఇంకా అందలేదన్నారు. రైతు భరోసా క్రింద ప్రకటించిన రూ.15,000, రైతు కూలీలకి ప్రకటించిన భృతి రూ.12,000, క్వింటా వరికి బోనస్ రూ.500 పూర్తి బోగస్ వాగ్దానాలుగా మిగిలిపోయాయని, అలాగే అరకొరగా అమలు చేసిన రైతు రుణమాఫీ రూ.2,00,000 రైతులకి తీవ్ర అసంతృప్తిని మిగిల్చాయని అన్నారు. అలాగే గృహజ్యోతి పథకం కింద ప్రకటించిన 200 యూనిట్ల ఉచిత కరెంట్ అందరికీ అందక ఇంకా చీకట్లు నింపుతున్నాయని అన్నారు. నాలుగు లక్షల ఇందిరమ్మ ఇళ్ళు నిర్మిస్తామన్నారు



కానీ ఇంతవరకు ఒక్క పునాది కూడా వేయలేదన్నారు.యువ వికాసం పథకం కింద విద్యార్థులకు ఇస్తాం అన్న ఐదు లక్షల, విద్యా భరోసా కార్డు ఉత్త మాటలు కింద మిగిలిపోయాయి. ఇంక వృద్ధులకు ఇస్తా అన్న నాలుగు వేల పెన్షన్ ఇంకా ఇవ్వలేదాని,ఆస్పత్రులకి , పేదవాళ్ళకి ఉచిత వైద్య ఫలాలు ఇంకా దక్కలేదన్నారు.ఈ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ రేపటినుండి ప్రజా చైతన్య యాత్రలను, బైక్ ర్యాలీలను నిర్వహిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, సీనియర్ నాయకులు నిడదవోలు నాగబాబు, మండల ప్రధాన కార్యదర్శిలు చెల్లుబోయిన వెంకన్న, ముత్యాల శ్రీనివాస్, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పీసీ కేశవ్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు ఎస్కే సమీరా, మండల ఉపాధ్యక్షులు అల్లాడ వెంకట సుబ్బారావు, సూరత్ సుదర్శన్, గద్దం శ్రీహరి, యువ మోర్చ మండల అధ్యక్షులు అన్నెం సాయి లక్ష్మణ్, యువ మోర్చ జిల్లా కార్యదర్శి అన్నం హరీష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ముత్యాల చంద్రశేఖర్, మండల కార్యదర్శిలు వనమా వెంకన్న, తలసాని శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# యంఆర్జి నారాయణ స్కూల్ లో ఎన్ఏఎస్ పరీక్ష

*ఇల్లందు, డిసెంబర్ 4, ప్రజాజ్యోతి:*

పట్టణంలోని యంఆర్జి నారాయణ హైస్కూల్ లో జిల్లా విద్యాశాఖ అధికారి సూచనల మేరకు బుధవారం మండల విద్యాశాఖ అధికారి స్వామి ఆధ్వర్యంలో ఎన్ఏఎస్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా యంఈఓ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నమూనా పాఠశాలల్లో ఎన్ఏఎస్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా పాఠశాలల్లో 100 శాతం హాజరు ఉండాలని, సిడబ్ల్యూఎస్ఎన్ వివరాలతో నమోదు చేసుకున్న విద్యార్థుల పేర్ల జాబితాను ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లుకు అందజేయాలని పేర్కొన్నారు. ఎన్సిఈఆర్టి నిర్దేశించిన మాధ్యమంలోనే పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, సదరు బోధన తరగతి గదిలోనే నిర్వహించబడునని, పాఠశాలల కోసం ప్రశ్నల అనువాదంలో ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు పిల్లలకు సహాయం చేస్తారని తెలిపారు. ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు అచీవ్మెంట్ టెస్ట్ యొక్క ఓయంఆర్ పై ముద్రించిన బుక్లెట్ సెట్ కోడ్, ప్రశ్నాపత్రం బుక్లెట్ ఒకే కోడ్ ఉన్నాయని నిర్ధారించుకోవాలని సూచించారు. ఎన్సిఈఆర్టి ద్వారా తెలియజేయబడిన నమూనా పాఠశాలల జాబితా ప్రకారం యు– డిఐఎస్ఈ ప్లస్ ప్రకారం ఐదు గంటలు తక్కువ నమోదు ఉన్న పాఠశాలలకు పరీక్ష ఉండదని, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు పరిశీలకుడితో పాటు పాఠశాలలకు హాజరుకావాలని, వారి ఫీల్డ్ నోట్స్ నందు పేర్కొనాలని కోరారు. ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు, సిబిఎస్ఈ అబ్జర్వర్లు ఆయా పాఠశాలలో ప్రార్థన సమయాలు కంటే ముందే పాఠశాలకు చేరుకోవడం జరుగుతుందన్నారు. సర్వే మెటీరియల్ మొత్తం వారే తీసుకొని వస్తారని, మరలా సర్వే అనంతరం వారే తీసుకొని వెళ్తారన్నారు.వారు సెలెక్ట్ అయిన పాఠశాలల తరగతి గదిలో అటెండెన్స్ రిజిస్టర్, వారి వయసు, ఎత్తు, బరువులకు సంబంధించిన సమాచా



రంతో కూడిన వివరాలను ఇవ్వాలని కోరారు. అదేవిధంగా సదురు పాఠశాల ఉన్న గ్రామం పిన్ కోడ్ ను తప్పనిసరిగా తెలియజేయాలని సూచించారు. పరీక్ష నిర్వహించడానికి అనువైన ఒక గదిని వారికి చూపించాలని, ఏపి, పిక్యూ, టిక్యూ, ఎస్క్యూ మొదలైన సర్వే పేపర్లను ఎవరు కూడా ఫొటోలు సర్వేకు ముందుగాని సర్వే తర్వాత గని తీయవద్దని, ఫోటోలు తీసినట్లయితే సంబంధిత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాధ్యత వహించాలన్నారు. సంబందిత పలు రకాల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరీక్షా నిర్వాహకులు మాడే. బాలకృష్ణ, సింధు, బాబి, పాఠశాల ప్రిన్సిపాల్ ఒంగూరి శ్రీనివాస రావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన - ఎమ్మెల్యే కోరం



*టేకులపల్లి,డిసెంబర్ 04, ప్రజాజ్యోతి:*

మండలం కేంద్రంలోని ముత్యాలంపాడుఎక్స్ రోడ్ గ్రామపంచాయతీలో నూతన హ్యాపీ మినరల్ వాటర్ ప్లాంటును స్థానిక కోరం కనకయ్య ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేగా నేటికీ సంవత్సరం అభివృద్ధి పాలన ఇల్లందు నియోజకవర్గానికి అందించిన సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేతో కేక్ కట్ చేపించి శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో కోయగూడెం మాజీ సర్పంచ్ కోరం ఉమా, కాంగ్రెస్ నాయకులు రవి, నర్సింగ్ లక్ష్మయ్య,కాలే ప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు

# ఇరు కుటుంబాలను పరామర్శించిన - ఎమ్మెల్యే కోరం



*టేకులపల్లి, డిసెంబర్ 04,ప్రజాజ్యోతి:*

మండలంలోని రామచంద్రపేట మాజీ సర్పంచ్ ఈసాల ఉపేందర్ తల్లి ఈసాల లక్ష్మి గుండెపోటుతో మృతి చెందింది. ఇదే గ్రామంలో ఈసాల బాయమ్మ గత కొన్ని రోజుల నుండి అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందారు. వీరిరువురు మంగళవారం రోజున మరణించిన విషయం తెలుసుకొన్న స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇరువురి కుటుంబాలను పరామర్శించారు. ఇరువురి కి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, కోయగూడెం మాజీ సర్పంచ్ ఉమా, ఇది గణేష్, రవి, సర్దార్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు

# డివైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్ష కార్యదర్శులుగా ఆదినారాయణ, సతీష్ బాబు

*భద్రాచలం టౌన్, డిసెంబర్ 4(ప్రజాజ్యోతి )*



భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ భద్రాచలం పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం స్థానిక సాంబర్ ఆఫ్ కామర్స్ బిల్లింగ్ ఆవరణలో జరిగిన డివైఎఫ్ఐ విస్తృస్థాయి జనుల బాడీ సమావేశంలో 15 మందితో నూతన కమిటీని ఎన్నుకోగా పట్టణ అధ్యక్షులుగా ఆదినారాయణ కార్యదర్శిగా దారిశెట్టి సతీష్ బాబు కోశాధికారిగా వాకధాని మురళి తో పాటు 15 మంది నీ పట్టణ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరంతరంగా పోరాటం నిర్వహించేందుకు కార్యక్రమాలు రూపొందించుకుంటామని తెలిపారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా ఒక చిన్న సంస్థల సహకారంతో పలు సామాజిక సేవా కార్యక్రమాలు రూపొందించి యువతను సత్మార్గంలో పెట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాలకుల అవలంబిస్తున్న యువజన వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని పట్టణ వ్యాప్తంగా 20 వార్డులలో యువతీ యువకులు గుర్తించి స్థానిక కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆ కమిటీల ద్వారా స్థానిక సంస్థల పరిష్కారం కోసం నిరంతరం కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వరూప గౌతమి శ్రీప్రియ ప్రదీప్ శ్రీను రాజు పృథ్వి బాబు పాల్గొన్నారు.

## ఘనంగా రోశయ్య వర్ధంతి



*జూలూరుపాడు,డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి )*

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన కొనిజేసి రోశయ్య గారి వర్ధంతి సందర్భంగా జూలూరుపాడులో ఆయన చిత్రపటానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు నేల వెంకటరెడ్డిపూలమాలలు వేసి నివాళులర్పించారు జ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ముఖ్యమంత్రిగా విధులు నిర్వహించిన కొనిజేటి రోశయ్య ఎన్నో అభివృద్ధి పనులు చేశారని పరిపాలనపై ఎంతో అనుభవం ఉన్నవ్యక్తి అని అలాంటి వ్యక్తి ఆర్యవైశ్య కులంలో జన్మించి ఉన్నత పదవులను చేపట్టినందుకు ఆర్యవైశ్య కులానికి ఎంతో గర్వకారణం అని అన్నారు ఆయన ఎక్కడ ఉన్న ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల ఆర్యవైశ్య నాయకులు మహంకాళి కృష్ణ, పెండ్యాల సత్యనారాయణ, కొదమూరి మల్లికార్జునరావు, చిట్లూరి మహేష్ బాబు, వేముల నాగేశ్వరరావు, ధూప కుంట్ల బుజ్జి, వందనపు సత్యనారాయణ, గుండా వెంకన్న, పెండ్యాల నగేష్, మరియు జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ , ఉద్యమకారుడు వేల్పులనరసింహారావు,ధరావత్ రాంబాబు,రామ్‌శెట్టి నాగేశ్వరరావు,పోతురాజు నాగరాజు,మంద దేవేందర్,వేల్పుల ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నందిని విక్రమార్క జన్మదిన వేడుకలు

### కేక్ కత్తిరించి టపాసులు పేల్చిన కార్యకర్తలు



*జూలూరుపాడు,డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి )*

జూలూరుపాడు మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక మరియు విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శ్రీమతి మల్లు నందిని విక్రమార్క గారి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంగీలాల్ నాయక్ ఉపాధ్యక్షుడు లచ్చు నాయక్ ఆధ్వర్యంలో బుధవారంఘనంగా నిర్వహించారు. పటాసులు పేల్చి..కేక్ కట్ చేసి. స్థానిక ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేసి నందినికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు కార్యకర్తల కోలాహాల మధ్య తెలియజేసి జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, మాజీ ఎంపిటిసి దుద్దుకూరి మధుసూదన్ రావు, మండల ఓబిసి సెల్ అధ్యక్షులు గోపు రామకృష్ణ,ధరావత్ రాంబాబు, వేల్పుల నరసింహారావు, మండల సేవాదళ్ అధ్యక్షులు వాంకుడోత్ కిషన్ నాయక్,కోలిపాక వెంకటేశ్వర్లు,రామిశెట్టి నాగేశ్వరరావు,మండల మహిళా అధ్యక్షురాలు గుగులోత్ ప్రియాంక నాయక్,మహిళా నాయకురాలు భానోత్ సుమలత,ధరావత్ రోజా, మద్దిశెట్టి వంశీ, భుక్యా అమృ నాయక్,గుగులోత్ రాంబాబు, పని తి జగన్నాథం, వందనపు సత్యనారాయణ, కృష్ణ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా అయ్యప్ప స్వామికి పంబా ఆరట్

### భద్రాద్రి హరిహర క్షేత్ర అయ్యప్పకు పావన గోదావరి చక్రస్నానం

*భద్రాచలం టౌన్,డిసెంబర్ 4,(ప్రజాజ్యోతి ):*





భద్రాద్రి హరిహర క్షేత్రం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో మండల పూజలలో భాగంగా శబరిమల నియమానుసారం బుధవారం పంబా ఆరట్ ( స్వామి వారికి చక్ర స్నానం ) పావన గోదావరి తీరంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. శ్రీ శివన్ గురుస్వామి ఆశీస్సులతో అయ్యప్పమాల స్వీకరించిన స్వాములు,భక్తులు వేల సంఖ్యలో పాల్గొనగా భద్రాద్రి పురవీధుల గుండా అయ్యప్ప స్వామి శరణు ఘోష, నామ స్మరణ తో పవిత్ర గోదావరి నదికి చేరుకొని ఆలయ నంబూద్రి అరుణ్ రామ చంద్రన్ నేతృత్వంలో స్వామి వారికి నది తీరంలో గోదావరి జల అభిషేకాలు,చక్ర స్నానం కనులవిందుగా నిర్వహించారు. తెల్లవారుజామున 4:30 గంటల నుండి మాల స్వీకరణకు, ఇరుముడి కట్టుకొనుటకు వచ్చిన స్వాముల తో ఆలయ ప్రాంగణం పండుగ శోభను తలపించగా భద్రాద్రి హరిహర క్షేత్రం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం 9 గంటల నుండి ప్రారంభమైన పంబా ఆరాట్ యాత్ర భద్రాద్రి తీరువీధి సేవలో వేళా సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొనగా పట్టణ వాసులు భక్తి శ్రద్ధలతో దుకాణ సముదాయాల ముందు, గృహములముందు అయ్యప్ప స్వామికి హారతులిచ్చి అయ్యప్ప స్వామీ దర్శనం చేసుకొని సేవలో పాల్గొన్న అయ్యప్ప మాలధరించిన స్వాములకు మంచినీరు, పళ్ళు, పానీయాలు అందించి ఆనందంలో తన్మయం చెందారు .అనంతరం మధ్యాహ్నం ఆలయ ప్రాంగణం నిత్య బుధవార అన్నప్రసాద వితరణలో భాగంగా శ్రీ శివన్ గురుస్వామి అస్సిసులతో భద్రాచలం వాస్తవ్యులు కొవ్వూరి సత్యనారాయణ స్వామి ,విజయదంపతులు కందుల ప్రసాద్ స్వామి ,శారద దంపతులు, దీకొండ రాజకుమార్ స్వామి ,వెంకటేశ్వరి దంపతుల సహకారంతో సుమారు 2000 స్వాములకు అన్నదానం చేసారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుల, ఆలయ గురుస్వాములు, వివిధ ప్రాంత నుంచి విచ్చేసిన గురుస్వాములు పాల్గొన్నారు. సుమారు 100 మంది భక్తులు మాలధారణ చేసుకోగా సంఖ్యలో పదునెట్టాంబడి అధిరోహించి ఇరుముడి సమర్పణ చేసారు .

# పిల్లలకు సులభ పద్ధతిలో బోధించండి : ఐటిడిఏ అధికారి బి. రాహుల్

*భద్రాచలం,4 డిసెంబర్,(ప్రజాజ్యోతి ):*



గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు గణిత శాస్త్రం, ఇంగ్లీష్ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని వారికి సులభ పద్ధతిలో అర్థమయ్యేలా సంబంధిత లెక్కలకు సంబంధించిన సూత్రాలతో పాటు ఇంగ్లీష్ కూడా అర్థమయ్యే రీతిలో బోధిస్తే పాఠ్యాంశాలు సులభంగా అవగతం చేసుకుంటారని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ వేదిక్ మాథ్స్ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం నాడు బీడీ కళాశాలలో వేదిక్ గణితం బుక్ లెట్స్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు ముఖ్యంగా 3,4,5 వ తరగతి విద్యార్థులకు గణిత శాస్త్రం బోధించేటప్పుడు వారికి సులభమైన పద్ధతిలో అర్థమయ్యే విధంగా కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగాహారాలు గురించి తెలియజేయడమే కాక ముఖ్యంగా టేబుల్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. గణిత శాస్త్రం అంటే పిల్లలు భయపడకుండా చూడాలని, ప్రస్తుతం బేసిక్స్ పై ఏ పిల్లలైతే వెనుకబడి ఉన్నారో వారికి ఈ యొక్క వేదిక్ గణితం ద్వారా భయాన్ని పోగొట్టాలని, అందుకు ఆశ్రమ పాఠశాలలోని సహచర ఉపాధ్యాయుల సహకారం కూడా తీసుకోవాలని, ఏ పిల్లలైతే గణితంలో వెనుకబడి ఉన్నారో వారిని గుర్తించి వేదిక్ గణితం ఉపాధ్యాయులు వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. పిల్లలు తప్పనిసరిగా గణితము, ఇంగ్లీషు పదాలు అర్థం చేసుకోవడమే కాక చదవాలి రాయగలిగాలని అన్నారు. ప్రతిదీ పాఠశాలల్లోనే పిల్లలు అర్థం చేసుకొని నోట్ బుక్ లో రాసుకునే విధంగా చూడాలని, కఠినమైన పదాలు ఏమైనా ఉంటే దానికి సంబంధించిన హోంవర్క్ ద్వారా పిల్లల చేత రాయించుకొని చూడాలని ఏమాత్రం పొరపాటుగా రాసిన దానికి సంబంధించిన విషయాలు వెంటనే పిల్లలకు తెలియజేయాలని అన్నారు. అనంతరం మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థిని విద్యార్థులకు ఇంగ్లీషు గణితం పట్ల రాయడం చదవడం సులభంగా అర్థమయ్యేలా రూపొందించిన ఈ పుస్తకం అన్ని పాఠశాలలకు సరఫరా చేసి దానిలోని అంశాలను పిల్లలకు తెలియజేయాలని అన్నారు. అనంతరం వేదిక్ గణితం డైరెక్టర్ మురా హరి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 22 ఇన్స్టిట్యూషన్లలో ఎస్సీ, ఎస్టీ బీసీ గురుకులాల్లో ఆరవ తరగతి నుండి పిల్లలకు నిర్వహించడం జరిగిందని, గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు 12 మంది వేదిక్ గణితం ఉపాధ్యాయులు మరియు ఇద్దరు మానిటరింగ్ చేసుకుంటూ మూడు నెలల పాటు గణిత శాస్త్రంలోని ముఖ్యమైన అంశాలు పిల్లలకి అర్థం అయ్యే రీతిలో బోధించడం జరుగుతుందని, చాలామంది విద్యార్థులలో భయం అనేది పోయి లెక్కలు టెస్టులు పెట్టగా 100 శాతం మంది పిల్లలు పరీక్షలు బాగా రాశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఖమ్మం డిడి విజయలక్ష్మి, వేదిక్ మ్యాథ్స్ మానిటరింగ్ కోఆర్డినేటర్ అనుముల నిహారిక, ఏ సి ఎం ఓ రమణయ్య, ఏ టి డి ఓ అశోక్ కుమార్, జి సి డి ఓ అలివేలు మంగతాయారు మరియు వేదిక్ గణితం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## సీతారామ ప్రాజెక్ట్ నీరు వరి పొలాల్లో కి... తడిసిన గడ్డి

### కోతకు సిద్ధంగా ఉన్న వరి పొలాల్లోకి చేరిన నీరు..

### నెలరోజుల వరకు కోత కష్టమే అంటున్న రైతులు

*చంద్రుగొండ, డిసెంబర్ 4( ప్రజా జ్యోతి ):*

చంద్రుగొండ మండలం మద్దుకూరు సమీపంలోని సీతారామ ప్రాజెక్ట్ పనుల్లో భాగంగా ప్రాజెక్టులోకి చేరిన నీరుని పనులు నిమిత్తం అడ్డుగా ఉంచిన కట్టను తొలగించడంతో నీరు పొలాల మీదుగా ప్రవహించి రైతులకు నష్టం చేకూర్చింది. దీనికి సంబంధించి రైతులు తెలిపిన వివరాలు ప్రకారం ఇలా ఉన్నాయి. ప్రాజెక్టు నీరు వరద పారే ప్రాంతంలో సుమారు 25 ఎకరాలు కోసిన గడ్డి కోతకు సిద్ధంగా ఉన్న వరి మడులు నీటితో నిండిపోయాయని దీంతో నెలరోజుల వరకు కోత కోయలేని పరిస్థితి నెలకొందని రైతులు మంచినేని కృష్ణారావు సురా కృష్ణ తదితరులు విలేకరుల వద్ద తమ గోడు తెలుపుకున్నారు. గత సంవత్సరం ఇదే పరిస్థితి నెలకొన్నప్పుడు నష్టపరిహారం అందిస్తానని చెప్పి ఇవ్వకుండా కాలం వెలదీశారని తిరిగి ఈ సంవత్సరం కూడా నీటిని తమకు సమాచారం అందించకుండా వదలడంతో తాము నష్ట పోయామని తమకు నష్టపరిహారం అందించాలని రైతులు గుంటూరు చిట్టిబాబు, దుర్గారావు , సత్యనారాయణ, రాము, నల్లమోతు మురళి, మల్లయ్య, రాజయ్య, తదితరులు తెలిపారు. అధికారులు పొలాలను పరిశీలించి తమకు నష్టపరిహారం అందేలాగా చూడాలని రైతులు కోరుతున్నారు.





# తోటి వారికి సహాయం చేయడమే మాగంటి సూర్యంకి ఇచ్చే నిజమైన నివాళి

**మాగంటి ప్రసాద్ బాబు రమేష్ బాబు**

*భద్రాచలం టౌన్, డిసెంబర్ 4(ప్రజాజ్యోతి )*



ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు అవకాశం ఉన్న మేరకు తోటి వారికి సహాయం పడటమే మాగంటి సూర్యంకిచ్చే నివాళి అని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు రమేష్ బాబులు స్పష్టం చేశారు. బుధవారం పట్టణంలోని సాయిబాబా గుడి పరిసర ప్రాంతాలలో ఉన్నటు వంటి వృద్ధులకు దివ్యాంగులకు శీతాకాల నేపథ్యంలో షిరిడి సాయిబాబా ఆలయ మాజీ అధ్యక్షులు లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు మాగంటి సూర్యం జ్ఞాపకార్థం దుప్పట్లను పంపిణీ చేసి ఆహార పొట్లాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాగంటి సూర్యం పేరు మీద అన్నదానంతో పాటు వృద్ధులకు దివ్యాంగులకు దుప్పట్లను పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో విద్యాసంస్థను ఏర్పాటు చేసి ఎంతో మంది ఈ ప్రాంత విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టిన మాగంటి సూర్యం మన మధ్యలో లేకపోయినా ఆయన చూపిన బాటలో పయనిస్తూ ఆన ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ప్రతిక్షణం శ్రమిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాగంటి సూర్యం మనవడు సాయి సూర్య తో పాటు విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు

## ఐడిఓసి కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు

*కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి ):*



ఐడిఓసి కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. దివ్యాంగులు వికలత్వ భావనతో ఉండరాదని, ఆత్మస్థైర్యంతో, పట్టుదల, ప్రతిభతో రాణించాలని ఆమె అన్నారు. దివ్యాంగులు తమ ప్రతిభతో వివిధ రంగాల్లో రాణించి ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారని ఆమె తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. జిల్లాలో దివ్యాంగుల సంక్షేమానికి ఉపాధి హామీ పథకం ద్వారా దివ్యాంగుల అభివృద్ధి కోసం ప్రత్యేకమైన జాబ్ కార్డు ద్వారా పని దినాలు కల్పిస్తున్నామన్నారు. దివ్యాంగులకు తేలికపాటి పనులు కేటాయించడం, గ్రామానికి దగ్గరగా అత్యధికంగా పని దినాలు కల్పించడం జరుగుతుందన్నారు. 2023 - 24 సంవత్సరానికి గాను జిల్లాలో సుమారు 3000 మందికి 35 వేల పని దినాలు దివ్యాంగులకు ఉపాధి హామీ పథకం ద్వారా కల్పించడం జరిగిందని ఆమె తెలిపారు. క్రైస్తవ సంబంధం లేకుండా అర్హులైన అందరికీ సదరం సర్టిఫికెట్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళా శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లేనినా మాట్లాడుతూ.. సమాజంలో దివ్యాంగులకు ఉన్నతమైన హోదా కల్పించుటకు వారిని వివాహం చేసుకునేలాగా అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలన్నారు. దివ్యాంగుల అభివృద్ధి కోసం ప్రభుత్వం వినికిడి యంత్రాలు, లాప్టాప్ లు, ఫోన్లు అందజేస్తుందని తెలిపారు. అర్హులైన దివ్యాంగులు ఓబి ఎంఎంఎస్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే వారికి అవసరమైన యంత్ర పరికరాలు ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. ఎకనామికల్ రిహాబిలిటేషన్ పథకం క్రింద 2022 - 23, 2023 - 24 సంవత్సరానికి గాను జిల్లాలో 56 మందికి ఒక్కొక్కరికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను స్థానిక శాసనసభ్యుల చేతుల మీదుగా అందించడం జరిగిందని ఆమె తెలిపారు. అనంతరం దివ్యాంగులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి మెడల్స్ మరియు సర్టిఫికెట్లు బహుకరణ మరియు దివ్యాంగుల అభివృద్ధికి కృషి చేసిన అసోసియేషన్ సభ్యులు మరియు ఉద్యోగస్తులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా పౌర సంబంధాల అధికారి అజ్గర్ హుస్సేన్, దివ్యాంగుల అసోసియేషన్ సభ్యులు మరియు ఉద్యోగస్తులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ కి ఎంపికలో భాగంగా భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి.**

*భద్రాచలం టౌన్, డిసెంబర్ 4(ప్రజాజ్యోతి )*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరగనున్న సీఎం కప్ 2024 లో పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు పాల్గొనుటకు తమ రిజిస్ట్రేషన్ ను ఆన్లైన్లో ఎంపిక చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి తెలిపారు. డిసెంబర్ 16వ తేదీన భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్ నందు గల సిటీ స్టైల్ జిమ్ ప్రాంగణంలో సీఎం కప్ కి ఎంపికా పోటీలలో భాగంగా జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా జనరల్ సెక్రెటరీ జీవీ రామిరెడ్డి తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులు జూనియర్ బాయ్స్ అండ్ జూనియర్ గర్ల్స్ 23 సంవత్సరాల లోపు మాత్రమే కలిగి ఉండాలి మరియు కేటగిరీలో పురుషులకు 5 కేటగిరీలు కలవు. 66 కేజీ, 74 కేజీ, 83 కేజీ, 93 కేజీ 105 కేజీ మహిళలకు 5 కేటగిరీలు కలవు 52 కేజీ, 57 కేజీ, 63 కేజీ 69 కేజీ, 76 కేజీ, కేటగిరీలు కలవు. రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు క్రింద ఉన్న ఆన్లైన్ లింకును ఓకే చేయగలరు. https://cmcup2024telangana.gov.in/ కావున ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత పవర్ లిఫ్టింగ్ లో పాల్గొన్నదలచిన వారు ఇంకా పూర్తి వివరాలకు జిల్లా అధ్యక్షులు, భోగాల శ్రీనివాస్ రెడ్డి 9866451107 జిల్లా జనరల్ సెక్రెటరీ జీవీ రామిరెడ్డి 9966588688, జిల్లా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివ రామకృష్ణ ప్రసాద్ 9493421088, జిల్లా కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి 8639090580 జిల్లా జాయింట్ సెక్రెటరీ జి శోభన్ నాయక్ 6300062982 సంప్రదించగలరు అని అన్నారు.

## దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ను కలిసిన విశ్వ హిందూ మహా సంఘ టీం



*చంద్రుగొండ, డిసెంబర్ 4(ప్రజా జ్యోతి):*

దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ను విశ్వహిందూ మహా సంఘ సభ్యులు హైదరాబాదులో కలిసి గిరిజన శివశక్తుల పూజారులకు సంబంధించిన నెలసరి జీతాలు చెల్లించాలని కోరారు. విశ్వహిందూ మహా సంఘ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు ఆధ్వర్యంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్, సహాయ కమిషనర్ కృష్ణవేణి కలిసి వరంగల్ మహబూబాద్ ఖమ్మం కొత్తగూడెం జిల్లాలలోని గిరిజన శివశక్తుల పూజారులకు సంబంధించిన మౌలిక వసతుల నెలసరి జీతాల విషయంలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము గతంలో ఎండోమెంట్ శాఖకు ఇచ్చిన ఆదేశాలను అమలు పరచాలని 1850 మంది జాబితాను అందించారు. వెంటనే వారికి జీతాలు అందించాలని కోరారు. వీరిని కలిసిన వారిలో రాజులపాటి ఐలయ్య, బానోతు రవి ,ముక్తి మల్లేష్, పుట్ట బంతి హరిబాబు, పలగాని శ్రీనివాసరావు, ఎండి రంజాన్ తదితరులు ఉన్నారు.

## దమ్మపేట లో భూకంపం... భయాందోళనలో ప్రజలు...

*దమ్మపేట, డిసెంబర్ 4(ప్రజాజ్యోతి );*

మండల పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం భూమి ప్రకంపనలకు లోనయ్యిన విషయం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో ప్రజలందరూ భూకంపం గురించి రకరకాలుగా చర్చించుకున్న సంఘటనలు సాక్షాత్కారమయ్యాయి. బుధవారం ఉదయం 7గంటల సమయం లో భూమి ప్రకంపనలకు లోనయ్యిందని, తమ ఇళ్ళలో వస్తువులు వాటంతట అవే ఊగూతూ కింద పడుతుంటే ఏమవుతుందో తెలియక బయటకు పరుగులు తీసినట్టు పలు గ్రామాలలో ప్రజలు తెలిపారు. ఈ సంఘటన జరిగిన కాసేపటికి సామాజిక మాధ్యమాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భూకంపం వీడియోలు హల్చల్ చేయడంతో ఏ అపాయం ముంచుకొస్తుందో అని ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. అయితే భూకంపం తీవ్రత ప్రమాదకరం గా లేదని అధికారులు తెలపడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించిన ఏఈ ఉపేందర్ కు సన్మానం



*బూర్గంపహాడ్, డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి ):*

బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించి ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసిన ఏఈ ఉపేందర్ ను గ్రామస్తులంతా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఎంతో కాలంగా లోవోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న తమ గ్రామానికి పరిష్కారాన్ని కోరగా ఏఈ ఉపేందర్, లైన్మెన్ మోదుగు ప్రసాద్ వెంటనే స్పందించి పరిష్కార దిశగా నూతన ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో విద్యుత్ సమస్యను పరిష్కరించిన ఏఈ ఉపేందర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది హనుమంతు, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వలదాసు సాలయ్య, చెక్క నరసింహారావు, దీపంగి రామచంద్రరావు, శ్యామ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సూరపనేని తరుణ్ రెడ్డి

– తరుణ్ రెడ్డికి ఎమ్మెల్యే పాయం శుభాకాంక్షలు



మణుగూరు, డిసెంబర్ 04, (ప్రజాజ్యోతి ):

పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సూరపనేని తరుణ్ రెడ్డి గెలుపొందారు. పినపాక నియోజకవర్గం నుంచి 15 మంది అభ్యర్థులు యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీచేయగా 520 ఓట్ల మెజారిటీతో మణుగూరు మండలానికి చెందిన తరుణ్ రెడ్డి గెలుపొందారు. ఈసందర్భంగా బుధవారం ప్రజా భవన్ కార్యాలయంలో ఎమ్మెల్యే పాయంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలో గెలుపొందిన యూత్ అధ్యక్షులు తరుణ్ రెడ్డికి శాలువా కప్పి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ నిరంతరం యువతకు ఆదర్శంగా నిలుస్తూ కాంగ్రెస్ పార్టీ పథకాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు కోర్సా ఆనంద్, బల్లెం సురేష్, షణ్ముక్, కరుణ్ రెడ్డి, కుమార్, రాజేష్, మండల అధ్యక్షుడు నవీన్, రహీం, గాండ్ల సురేష్ తదితరులు ఉన్నారు.

## సింగరేణి యాజమాన్య నిర్లక్ష్య ఫలితమే హెడ్ఓవర్ మెన్ మృతి



టేకులపల్లి, డిసెంబర్04, ప్రజాజ్యోతి:

సింగరేణికి రామగుండం ఏరియాలోని జీడీకే 7 ఎల్ఈపిలో డిసెంబర్ 3న జరిగిన ప్రమాదంలో హెడ్ ఓవర్ మెన్ సత్యనారాయణ మృతి చెందాడు. ఆయన మృతికి గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం(జి ఎల్ బి కే ఎస్ )సెంట్రల్ కమిటీ సంతాపాన్ని తెలియజేస్తున్నది. మృతి చెందిన సత్యనారయణ భార్యాబిడ్డలకు యూనియన్ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నదని జనరల్ సెక్రెటరీ జే. సీతారామయ్య, రాష్ట్ర నాయకులు యం.డి. రాసుద్దీన్ తెలిపారు. జీడిపి. 7 లేప్ లో జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత సింగరేణి యాజమాన్యం వహించాలని వారు డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం గనులలో రక్షణ చర్యలను ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా నిర్లక్ష్యగా వహిస్తూ ఉత్పత్తి దాహంతో కనీస భద్రతా చర్యలు అమలు చేయకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని ఐఎఫ్టియు భావిస్తున్నది అని అన్నారు. ప్రమాదానికి కారకులైన అధికారులపై సమగ్ర విచారణలో జరిపించాలని వారు డిమాండ్ చేశారు. సత్యనారాయణ కుటుంబానికి ఉద్యోగం తగిన నష్టపరిహారాన్ని చెల్లించాలని ఐఎఫ్టియు యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రమాదానికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో సింగరేణిలో ప్రమాదాలు జరగకుండా కార్మికులు అధికారుల ప్రాణాలు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని జివిఎల్బికేఎస్,
ఐఎఫ్టియు డిమాండ్ చేసింది.

# అదుపు తప్పిన ఆటో





### ప్రమాదంలో 11 మందికి గాయాలు

### క్షతగాత్రులను పరామర్శించే ఎమ్మెల్యే జారే

అశ్వారావు పేట, డిసెంబర్ 04, ప్రజాజ్యోతి:

కూలి పనులు చేసుకునేందుకు ఆటోలో వెళుతూ ప్రమాదంగుర్తె 11 మందికి గాయాలయ్యాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఆసుపాక గ్రామానికి చెందిన కూలీలు ఆటోలో దమ్మపేట మండలం మల్కారం గ్రామంలో వ్యవసాయ పనులకు వెళ్తున్నారు. ఈ క్రమంలో తిమ్మాపురం వద్ద ఆటో ఎదురుగా ఒక రావడంతో దాన్నితప్పించిపోయి ఆటో అదుపుతప్పి పల్టీ కొట్టింది అప్పటికి ఆటో కుక్కని ఢీకొట్టడంతో ఆటోలోని కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రయాణికులు అంబులెన్స్ సహాయంతో గాయపడిన కూలీలను అశ్వారావుపేట సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వైద్య సహాయం అందించిన డాక్టర్లు కే లక్ష్మి, చిట్టిబాబు, కే. రాంబాబు, చిలకమ్మా, బి. దేవి, అయిదుగురు పరిస్థితి ఆందోళనకరంగా మారుతుండడంతో మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.

## నిషేధిత గంజాయి పట్టివేత



టేకులపల్లి, డిసెంబర్ 04, ప్రజాజ్యోతి:

ఖమ్మం జిల్లా అసిస్టెంట్ కమిషనర్ గణేష్, ఎక్సైజ్ సూపర్డెంట్ తిరుపతి ఆదేశాల మేరకు టేకులపల్లి మండలం రోల్లపాడు క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా మారుతి ఎర్టిగా కార్ లో 8 కేజీల నిషేధిత గంజాయి పట్టుకున్నారు. ఎన్ఫోర్మెంట్ టీం సీఐ సుంకర రమేష్ తెలిపిన వివరాల ప్రకారం అక్రమంగా నిషేధిత గుడుంబా, గంజాయి, మాదకద్రవ్యాలు అమ్మడం, రవాణా జరుగుతుందన్న నేపథ్యంలో బుధవారం ఇల్లందు నియోజకవర్గం టేకులపల్లి మండలం రోళ్లపాడు క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమాదాస్పదంగా వస్తున్న మారుతి ఎర్టిగా కారును తనిఖీ చేయగా అందులో 8కెజి గంజాయి ఉన్నట్టు గుర్తించి గంజాయిని స్వాధీన పరుచుకున్నారు. కారులో ప్రయాణిస్తున్న నలిమల వినోద్ పారిపోయారు. మరొక వ్యక్తి బానోత్ గణేష్ సిద్దిపేటకు చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఉన్న మూడు సెల్ ఫోన్లు, కారును స్వాధీనం చేసుకొని వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ తనిఖీల్లో ఇల్లందు సీఐ బి. రాంప్రసాద్, ఎస్సై అచ్చారావు, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ కరీం, బాలు, హెడ్ కానిస్టేబుల్ రవిబాబు, సుధీర్, వెంకట్, హరీష్, హనుమంతరావు తరిదర సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం వ్యక్తికి తీవ్ర గాయాలు

### 108లో ఆసుపత్రికి తరలింపు

జూలూరుపాడు, డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి )



జూలూరుపాడు మండలం అనంతరం రామ చంద్రపురం గ్రామాల మధ్య రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చంద్రుగొండ వైపు నుంచి డీజే బాక్స్ లతో ట్రాలీ జూలూరుపాడు వైపు వస్తుండగా, చంద్రుగొండ మండలం పోకలగూడెం గ్రామానికి చెందిన ఇద్దరు కూలీలు ద్విచక్ర వాహనంపై పోకలగూడెం వైపు వెళుతుండగా డీజే బాక్సులు ట్యాలీ వెనుక భాగంలో వెడల్పుగా కట్టడంతో, ద్విచక్ర వాహనదారులకు ట్రాలీ బాక్సులు తగిలి ద్విచక్ర వాహనం కింద పడిపోవడంతో ద్విచక్రవాహనపై వెళుతున్న ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనానికి సమాచారం అందివ్వగా తీవ్ర గాయాలైన ఇద్దరు వ్యక్తులను 108 సిబ్బంది వాహనంలో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## సింగరేణి జిఎంను మర్యాద పూర్వకంగా కలిసిన - హథిరామ్ నాయక్



టేకులపల్లి, డిసెంబర్ 04, ప్రజాజ్యోతి:

ఇల్లందు ఏరియా సింగరేణి జిఎం ఆఫిస్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే ఇచ్చి శాలువాతో హత్తిరామ్ నాయక్ సన్మానించారు .సింగరేణి ఓపెన్ కాస్ట్ తో గిరిజన నిరుద్యోగ యువతకు కాంట్రాక్టు ఉద్యోగాలు కల్పించాలని సేఫ్ నిధులతో గిరిజన గ్రామాలకు మౌలిక వసతుల కల్పించాలని జిఎం ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు రూరల్ బీజేపీ అధ్యక్షులు జరుపుల రామచందర్ నాయక్, కోదండరాం నాయక్, చరణ్ ,ప్రశాంత్ ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా బుధవారం ఉదయం భూప్రకంపనలు

టేకులపల్లి:డిసెంబర్04,ప్రజాజ్యోతి:

టేకులపల్లి మండల వ్యాప్తంగా బుధవారం ఉదయం భూప్రకంపనలు వచ్చిన విషయాన్ని ప్రజలు గుర్తించారు. బుధవారం ఇల టేకులపల్లి మండలంలో ఉదయం సుమారు 7గంటల 27 నిమిషాల సమయంలో ఒక్కసారిగా భూమి పది సెకన్ల పాటు కదిలినట్లుగా గుర్తించిన ప్రజలు గ్రామాలలో, తండాలలో, వీధుల వెంట ఏ ఇద్దరు ముగ్గురు కలిసినా భూకంపం గురించే చర్చించుకున్నారు. ఒక్కసారిగా ప్రకృతి వైపరీత్యం చిన్నగా వచ్చింది కాబట్టి ప్రమాదం ఏం జరగలేదని ముందు ముందు భూకంపాలు వచ్చే ప్రమాదం ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# రమేష్ విద్యాబోధన అభినందనీయం :పీవో

**భద్రాచలం,4డిసెంబర్ ,(ప్రజాజ్యోతి ):**



గిరిజన సంక్షేమ శాఖ టేకులపల్లి జిపిఎస్ పాఠశాలలో ఎస్ జి టి గా పనిచేస్తున్న రమేష్ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో విద్యాబోధన చేసి విద్యార్థులు ప్రతి అంశంలో చదువు పరంగా నైపుణ్యాలు పెంచడంతో విద్యార్థులు అడిగిన ప్రతి ప్రశ్నకు భయపడకుండా సమాధానం చెప్పడంతో రమేష్‌ను అభినందిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం రాత్రి బీఈడీ కళాశాలలో ఏర్పాటుచేసిన ఉద్దీపకం వర్క్ బుక్ ఇంగ్లీష్ మీడియం ఒకరోజు శిక్షణలో భాగంగా ఉపాధ్యాయులను ప్రత్యేకంగా ఐఏఎస్ అకాడమీలో శిక్షణ తీసుకున్న సందర్భంలో లాల్ బహుదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ గ్రీటింగ్ లెటర్ రమేష్ ఉపాధ్యాయుడుకు అందించారు. అనంతరం ఎస్ జి టి ఉపాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ 2019వ సంవత్సరంలో ఆ పాఠశాలకి ఉపాధ్యాయుడుగా వెళ్ళానని నేను వెళ్ళిన సమయంలో విద్యార్థుల యొక్క చదువు పరంగా పరిశీలిస్తే చాలా వెనుకబడి ఉండడంతో ముందుగా పిల్లల యొక్క తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి చదువు యొక్క ప్రాముఖ్యతను వారికి తెలియజేశానని, ప్రతి పిల్లవాడికి చదువు పట్ల మక్కువ కలిగేలా అవగాహన కల్పించి ఒక్కొక్కరిని సంబంధించిన పాఠాలు లెక్కలు చెప్పేవాడినని దాంతో విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఏ సబ్జెక్టు చెప్పిన భయపడకుండా దానికి సంబంధించిన సమాధానాలు చెప్తున్నారు అని ప్రస్తుతం నాలుగు గ్రామాలనుండి మా పాఠశాలకు విద్యార్థులు వచ్చి చదువుకుంటున్నారని అన్నారు. ప్రతి ఒక ఉపాధ్యాయుడు ఈ రమేష్ ఉపాధ్యాయుని స్ఫూర్తిగా తీసుకొని గిరిజన పిల్లల విద్య పట్ల శ్రద్ధచూపి వేరే టీచర్లకు మార్గదర్శకులు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారినీలు మణెమ్మ, విజయలక్ష్మి, ఏసీఎంఓ రమణయ్య, శ్రీరాములు, ఏటిడిఓ అశోక్ కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కళాశాల ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు






**టేకులపల్లి, డిసెంబర్ 04,ప్రజాజ్యోతి:**

టేకులపల్లి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సర విద్యార్థులు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు వేడుకను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎచ్. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ స్థాయి వయసు ఎంతో సున్నితమైనదని, ఒడిదుడుకులమయమని కాబట్టి విద్యార్థులు ఈ వయసులో సమాజంలోని చెడు వ్యసనాలకు బానిస కాకుండా, క్రమశిక్షణతో తమ జీవితంలో ఏర్పరచుకున్న లక్ష సాధన కోసం పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ బి. సులోచన రాణి అధ్యక్షత వహించి ప్రసంగించారు. విద్యార్థులు తాము నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించుటకు అహర్నిశలు కృషి చేయాలని ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లా రాష్ట్రస్థాయిలో తమ కళాశాల ప్రతిభను చాటాలని కోరారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా ప్రిన్సిపాల్ రామలింగేశ్వరరావు, కల్పన, శంకర్ , డిగ్రీ కళాశాల ఇల్లందు ప్రిన్సిపాల్ వై. చిన్నప్పయ్య, విశిష్ట అతిథి ఖుర్షిద్ అహ్మద్ , అధ్యాపకులు బసవమ్మ ,సత్యవతి, ముంతాజ్ అలీ, శంకర్రావు ,వేణుగోపాల్, శ్రీనివాసరావు ,యాకూబ్ ,వరలక్ష్మి ,ప్రమోద్ కుమార్ ,నాగేశ్వరరావు కార్యాలయ సిబ్బంది రవి,రమేష్,బుల్లారావు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటో మోటార్ క్యాబ్ బంద్ పోస్టర్ ఆవిష్కరణ

**ఇల్లందు, డిసెంబర్ 4, ప్రజాజ్యోతి:**



ఈనెల 7న ఆటో మోటార్ క్యాబ్ బంద్ కు సంబందించిన పోస్టర్ ను బుధవారం ఆవిష్కరణ 2019 మోటారు వాహనాల చట్టం రద్దు చేయాలి పాల్గొన్న ఆటో జేఏసీ నాయకులు ఇల్లందు ఆటో కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ సెంటర్ అడ్డాలో పోస్టర్లను జేఏసీ నాయకులు, మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయ వెంకన్న, నాయకులు షేక్ యాకుబ్ షావలి, తాళ్లూరి కృష్ణ, మద్ది మల్లేష్, చిన్నయ్యలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మోటార్ కార్మికులకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు చేయని యెడల ఆటో సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో డిసెంబర్ 7వ తేదీన ఆటో క్యాబ్ వ్యాన్ తదితర వాహనాల బంద్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ బంద్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఆటో వ్యాన్, టాక్సీ, వాహనాలన్నీ బందులో పాల్గొనాలని, జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. గత ప్రభుత్వం మోటార్ కార్మికుల సమస్యలను విస్మరించిందని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని సమస్యలను పరిష్కరిస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చిన అమలు చేయకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఆటో మెయింటెనెన్స్ కోసం సంవత్సరానికి రూ. 12 వేలు, మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోతున్న వారికి నెలకు రూ. 6000ల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చెల్లించాలని, రూ. 5 లక్షల ప్రమాద బీమాను వెంటనే రెన్యువల్ చేసి రూ. 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిల్లి మల్లేష్, ఎర్రయ్య, భూషణం, అశోక్, చందర్, షేక్ సలీం, వినయ్ కోరి, కుమార్, నహీం సింగ్, బాబా, శివ కృష్ణ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన సుజాతనగర్ మండల అధ్యక్షునిగా-మాలోత్ రమేష్ నాయక్



**పాల్వంచ(రూరల్),డిసెంబర్04(ప్రజా జ్యోతి ):**

సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల అధ్యక్షులుగా మాలోత్ రమేష్ నాయక్ ఈరోజు సుజాతనగర్ మండల కేంద్రంలో సేవాలాల్ సేన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది రమేష్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, సేవాలాల్ సేన భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు భద్రు నాయక్ నియామక పత్రాన్ని అందించారు, సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సభావత్ శ్రీను నాయక్ గారి ఆదేశాల మేరకు గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తానని నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని అదేవిధంగా బంజారా జాతి కోసం నిరంతరం పోరాటం చేస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం సేవాలాల్ సేన విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు ఆంగోత్ నగేష్ నాయక్ జిల్లా నాయకులు బానోత్ ప్రతాప్ నాయక్ రాము నాయక్ శ్రీకాంత్ నాయక్, బానోత్ వీరేందర్ కుమార్, ప్రసాద్ నాయక్ పాల్గొన్నారు.

## రామాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు







**భద్రాచలం,4డిసెంబర్ (ప్రజాజ్యోతి ):**

ప్రజాపాలనా ప్రజా విజయోత్సవాలలో భాగంగా భద్రాచల రామాలయంలో చిత్రకూట మండపంలో శ్రీరామ నామ మహిమ అనే అంశంపై శ్రీరామాయణ పారాయణదారు ఎస్ టి జి అంతర్వేది కృష్ణమాచార్యులు ప్రవచనాన్ని అందించారు .ఆ తదుపరి విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా స్థానిక బాలికలు నృత్య ప్రదర్శన కన్నుల విందుగా కావించారు.ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులు పర్యవేక్షకులు భక్తులు పాల్గొన్నారు.

## యువకుడు ఇంటిముందు యువతి నిరసన

### న్యాయం చేయాలంటూ నినాదాలు మద్దతుగా నిలిచిన . మహిళా సంఘాలు.



**జూలూరుపాడు,డిసెంబర్ 4(ప్రజా జ్యోతి )**

మండల పరిధిలోని న్యూ కాలనీలో నివాసం ఉంటున్న వినోద్ అనే వ్యక్తి ఇంటి ముందు పాల్వంచ మండలం పుల్లయ్య గూడెం కు చెందిన యువతీ గోళ్ళ ఆమని బుధవారం దిశా సభ్యుల సహాయంతో నిరసనకు దిగారు. ప్రజాతంత్ర ఆమెను పలకరించగా తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించాడని తనను శారీరకంగా వాడుకున్నాడని ఇప్పుడు మరో సంబంధం చూసుకుంటున్నాడనీ తనను పెళ్లి చేసుకోవాలని తనకు న్యాయం చేయాలని యువకుడి ఇంటి ముందు దీక్షకు కూర్చున్నానని తెలిపారు, తాను పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు ఇచ్చానని తనకు న్యాయం జరిగే వరకూ దీక్ష చేస్తానని తెలియజేశారు విషయం తెలుసుకున్న పోలీసులు సదర యువకుడు ఇంటి వద్దకు వచ్చి యువతీతో మాట్లాడి స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వాల్సిందిగా సూచించి పోలీసులు యువతి నుండి ఫిర్యాదు తీసుకున్నారు.